ఆదివారం 18 ఆగష్టు 2024
http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# రమ్మని పిలుస్తుంది రామగిరి ఖిల్లా

**రాముడు నడియాడిన నేల రామగిరి ఖిల్లా.**
**శ్రావణమాసంలో సందర్శకులతో సందడి.**
**పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.**
**రోడ్ సౌకర్యం కల్పించాలి.**
**రోప్ వే ను ఖిల్లా దిగువ భాగం నుండి పైకి నిర్మాణం చేయాలి.**
**పర్యాటక కేంద్రాన్ని తీర్చిదిద్దాలి.**







అగ్నిధారన్యూస్, పెద్దపల్లి జిల్లా//రామగిరి : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని చారిత్రాత్మక విశేషం కలిగినటువంటి సంపద రామగిరి ఖిల్లా పైన అగ్నిధార ప్రత్యేక కథనం అక్కడికి ఇంతవరకు వెళ్లలేని వెళ్లొచ్చిన పాఠకుల కోసం ప్రత్యేకకథనం

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పొడవైన, విశాలమైన ఖిల్లా మన రామగిరి, రాముడు నడయాడిన రమ్యమైన రామగిరి, అలనాటి చారిత్రక కట్టడాలకు నిదర్శనమే ఈ ఖిల్లా. ఆయుర్వేద వనమూలికలకు భాండాగారం, విభిన్న జాతుల వృక్షాలకు నిలయం ఈ రామగిరి. ఆదిమ మానవులకు ఆవాసమైన తావు, ప్రకృతి ప్రేమికులకు సుగంధపు పరిమాళాలు వెదజల్లే సామ్రాని ఈ ఖిల్లా..శాతవాహనుల నుంచి అసఫ్ జాహీల వరకు పాలన కేంద్రమైన కీర్తికిరీటం రామగిరి.అనేకమైన జలపాతాలకు జన్మనిచ్చిన జనని,

ప్రకృతి ఒడిలో సేదతీరుతూ ప్రపంచాన్ని సైతం మైమరపించే అద్భుతమైన పర్యాటక యాత్ర క్షేత్రం. రామగిరి ఖిల్లా యాత్ర చేయాలంటే సాహసంతో సావాసం చేయాల్సిందే...ఈ రామగిరి ఖిల్లాను సందర్శించడానికి తెలంగాణాలోని వివిధ జిల్లాలతోపాటు,మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల వారు వస్తారు..

ఎక్కడ ఉంది.?...పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట్, రత్నాపూర్ గ్రామాల మధ్య..

ఎలా వేళ్ళాలి?..పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి మంథని వేళ్ళే ప్రధాన రహదారిలో బేగంపేట్ '%శ%' రోడ్ వద్ద దిగి ఆటోల ద్వారాబేగంపేట్ గ్రామంలోపలికి వేళ్ళి సుమారు 3 కి.లో మీటర్లు కాలినడకన ద్వారా ఈ ఖిల్లాను చేరుకోవచ్చు.

ఏ సమయంలో వెళ్ళాలి?...ప్రతి సంవత్సరం ఆగస్ట్, సెప్టెంబర్ మాసాలలో ముఖ్యంగా శ్రావణ మాసంలో ఈ ఖిల్లాను సందర్శించడానికి వీలుంటుంది. ఉదయం 8 గంటల వరకే బేగంపేట్ గ్రామానికి చేరూకునే విధంగా చూసుకోవాలి..

యాత్ర చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు??ల్లా పై సుమారు 15-20 కిలోమీటర్లు కాలినడక చేయాలి కాబట్టి కాళ్ళకు షూస్ వేసుకోవడం మంచిది.ఎక్కువ మోతాదులో త్రాగునీరు వెంటతీసుకొని మరియు అల్పాహారం ,భోజనం ముందుగానే తయారుచేసుకొని వెళ్ళాలి.

ఒంటరిగా వెళ్ళకుండా గుంపులుగా వెళ్ళాలి.

రామగిరి ఖిల్లాపై చూడదగ్గ ప్రదేశాలు....7 కోట ప్రవేశదర్వాజాలు,మొదటి దర్వాజకి కుడివైపు వేళ్ళితే సముద్ర జలపాతం,రెండవ దర్వాజ ప్రవేశంలో కుడివైపు గోడపైన గల క్రీ.శ 1556 నాటి పది పంక్తులలో గల తెలుగు శాసనం(శాసనం వివారాలు:తుమ్మిఖాన్ అనే వ్యక్తి రెండవ దర్వాజ నిర్మాణానికి 10 వేల రుపాయాల ఖర్చు అయినట్టు అట్టి ఖర్చును పన్నురూపంలో స్థానిక ప్రజలు చెల్లించవలెనని ఉంది ),దర్వాజ ప్రవేశించిన తర్వాత ఎడమవైపు గల అధ్భుతమైన పచ్చని కోట మరియు 25 మీటర్ల పొడవు గల అతి పెద్ద ఫిరంగి, నాల్గవ దర్వాజ పై గల సృష్టిశిల్పాలతో పాటు,ఏనుగు తో పోరాడుతున్న యోధుడి శిల్పం,రెండు తలల గరుత్మంతుడి శిల్పం. పిల్లల ఫిరంగీ:సుమారు 15 మీటర్ల పొడవు గల ఫిరంగీని స్థానికులు పిల్లల ఫిరంగీ గా పిలుస్తారు ఇందులో నుంచి దూరితే సంతానంలేని వారికి పిల్లలు పుడుతారని, ఆయురారోగ్యాలతో జీవిస్తారని ప్రజల యొక్క విశ్వాసం.ఆరవ దర్వాజ నుంచి 21 మెట్లు ఎక్కి కోటపైనుంచి కనిపించే మానేరువాగు వయ్యారాలతోపాటుఖిల్లాపై గల వివిధ చారిత్రక స్థలాలైన సీతమ్మ స్నానమాడిన కొలను, పసరుబావులు, పసుపు కంకుమ భరిణీ, సవతుల బావులు,మాధవీ మండపం, రాముడు ప్రతిష్టించిన రామలింగాలు,హనుమంతుడి విగ్రహం, చరశాలలు,గజశాలలు,అశ్వశాలలు,నీటి సౌకర్యాన్ని రాజమందిరానికి తరలించిన రాతినీటిగొట్టాలు,చివరగా సీతారాముల దేవస్థానాన్ని దర్శించుకుని సుమారు సాయంత్రం 5 గంటల వరకు యాత్ర ముగుస్తుంది.. తెలంగాణ లో అత్యంత పొడవైన మరియు విశాలమైన ఎంతో చారిత్రక ప్రాధాన్యం గల రామగిరి ఖిల్లా ను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసి ,ఖిల్లా వరకు రవాణా సౌకర్యాన్ని కల్పించి యాత్ర మార్గ నిర్దేశక సూచికలను ఏర్పాటు చేయాలి అలాగే పెద్దపల్లి,గోదావరిఖని ,కరీంనగర్ ప్రధాన కేంద్రాలలో ఖిల్లా ప్రాధాన్యత ను తెలిపేలా పర్యాటక శాఖ వారు ప్రచార బోర్డులను పెట్టడంతోపాటు

అత్యాధునిక సౌకర్యమైన రోప్ వే ను ఖిల్లా దిగువ భాగం నుంచి పైకి నిర్మాణం చేస్తే నిత్యం పర్యాటకులతో కనువిందు చేస్తుంది.

## పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లా...!!

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.




జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి రామగిరి ఖిల్లా అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.రామగిరి ఖిల్లా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, రామగిరి ఖిల్లా చరిత్ర, ప్రాముఖ్యత తదితర అంశాల పై కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...పర్యాటకంగా రామగిరి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.రామగిరి ఖిల్లా అభివృద్ధి చేయడం ద్వారా మన జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందని, దీనికి సంబంధించి కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# డెంగ్యూ వ్యాధితో బాధపడుతు మహిళా మృతి



## పరామర్శించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** మాడుగుల మండలం అందుగుల గ్రామ మాజీ సర్పంచ్ రాజు, కుమార్తె డెంగ్యూ వ్యాధితో,హైదరాబాద్ లోనీ ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆస్పత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మలక్ పేట్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న, మాజీ ఎంపీటీసీ బాలస్వామిని పరామర్శించి 5,000/- ఆర్థిక సహాయం అందించారు. పడకల్ గ్రామానికి చెందిన కౌసల్య భర్త గోంద్యా ఎల్ బి నగర ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్ర%శీ%లో నిరుపేద కుటుంబానికి చెందిన కాషామోని సత్యనారాయణ కూతురి వివాహానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా,వెంటనే స్పందించి ,10,000 రూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెకానిక్ వెంకటేష్ యాదవ్, బుచ్చిబాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు,

# పాల రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని తెలంగాణ పాల రైతుల సంఘం, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా స్థాయి పాల పరిశ్రమ కేంద్రమైన డిడి ఆఫీస్ లో కల్వకుర్తి పాల రైతులు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కోరుతూ వినతి పత్రా%శీ% అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా పాల రైతుల రాష్ట్ర నాయకులు కిషోర్ మాట్లాడుతూ, ఈనెల 31వ తేదీ లోపల అన్నిబిల్లులు చెల్లించకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని తెలియజేశారు. అదేవిధంగా విజయ డైరీ ని రక్షించుకోవాల్సిన బాధ్యత పాల రైతుల పైన కూడా ఉందని తెలియజేశారు. తర్వాత ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి అక్కడ ప్రతినిధులకి, పాల రైతులను ఆదుకోవడానికి విజయ డైరీ కి ప్రత్యేకమైన నిధులు ఇవ్వాలని, అదేవిధంగా గతంలో తెలిపినట్టు నాలుగు రూపాయల ఇన్సెంటివ్ వెంబడి విడుదల చేయాలని తమ తరపున ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , పాల ఉత్పత్తి రైతులు తిరుపతయ్య, శ్రీనివాసులు కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, యాదగిరి, ఆంజనేయులు, రామస్వామి, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



## మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం మాజీ జెడ్పీటీసీ సభ్యులు దశరథ్ నాయక్ పలువురి లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కులను పంపిణీ చేశారు కడ్తాల్ మండల కేంద్రాము పల్లె చెల్క తాండ కు చెందిన వద్యావత్ లలిత అనారోగ్యంతో బాధపడుతూ, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు ఈ నేపథ్యంలో వారి వైద్య ఖర్చుల నిమిత్తం సబితా ఇంద్రా రెడ్డి చొరవతో మంజూరైన 20వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును దశరథ్ నాయక్ లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచులు లోకేష్ నాయక్, హరిచంద్ నాయక్, సులోచన సాయిలు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, నాయకులు రాజు నాయక్, శ్రీను, చందు, భీక్య, నరేష్, భీమన్, బాలేందర్ , యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చరిత్రాత్మక నిర్ణయం

## మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్ద%శీ%డ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి హర్షము వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని ఆయన అన్నారు .గత ప్రభుత్వాలు చేస్తామని కూడా చేయలేదు మన ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమాన్ని కోరుతూ ఎప్పుడు పేదలకు అండగా నిలుస్తుందని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారు. ఈ రుణమాఫీ వల్ల ఎంతోమంది రైతులు బాగుపడ్డారని చెబుతున్నారు. అటువంటి సంక్షేమ పథకాలను మరిన్ని చేయాలని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతే అన్నారు. తెలంగాణలో మూడో విడత కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశారు అన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ కాకుంటే అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం

### సందర్శించిన జిల్లా విద్యాశాఖ యుగంధర్.

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి నెల మూడో శనివారము ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పరాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటి మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్ మరియు కొత్తకోట మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య సందర్శించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతికి సంబందించిన పలు అంశాలపై తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులతో చర్చించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం ఎలా, బడి నుండి ఇంటికి వచ్చిన తర్వాత ప్రతిరోజు వారితో గడపడం స్వేచ్ఛగా వారి ఆలోచనలు పంచుకోవటం, పిల్లలు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, జవాబుదారీతనం వహించడం, అలాగే ఇతరులకు సహాయం చేయగలగడం, ఇతరులతో సంభాషించేటప్పుడు గౌరవప్రదమైన భాషను ఉపయోగించడం అందరితో కలిసి పోవడం ఇతరుల కష్టాలను అర్థం చేసుకుని సహాయం చేయడం మొదలైన విషయాలను ఎలా నేర్పించాలో తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ జంబులయ్య శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకలలో,శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మాజీమంత్రి నిరంజన్ రెడ్డి శనివారం సన్మానాలు,ఆత్మీయ పలకరింపులు, పరామర్శలతో పట్టణములో మరియు గ్రామాలలో నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ప్రముఖ న్యాయవాది శేషీభూషణ్ ఇటీవల నూతన గృహప్రవేశం చేశారు. నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. 32వ వార్డుకు చెందిన ఉంగ్లమ్ వారి ఇం టిలో జరుగుతున్న పెళ్లివేడుకలో పాల్గొని నూతన వరుడు ఉంగ్లమ్.పవన్ కుమార్ ను ఆశీర్వదించారు. పానుగల్ గ్రామానికి చెందిన ఏర్పుల. కురుమూర్తి,శాంత కూతురు వివాహ వేడుకలో స్థానిక 30వార్డ్ జంగిడిపురంలో జరిగాయి.ఈ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నూతన వధువు అఖిలను ఆశీర్వదించారు. లక్మిపద్మావతి గార్డెన్ నందు మాజీ వైస్ చైర్మన్ బాషెట్టి.శ్రీనివాసులు కూతురు వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. 15వార్డు మొల్గర. రాములు స్వరూపారాణ్ణిల కూతురు ప్రతిమకు వివాహ శుభకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. గాంధీనగర్ వివాహ వేడుకలలో వరుడు శ్రీశైలం సాగర్ఆశీర్వదించి సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు

హైస్కూల్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శివారెడ్డి స్వీట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి పాల్గొని యజమానులు రాంరెడ్డి మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.అదేవిధంగా శ్రీరంగాపూర్ గ్రామములో బి. ఆర్.ఎస్ నాయకులు చీర్ల.విష్ణుసాగర్ కూతురు ప్రతానములో పాల్గొని వధువును ఆశీర్వదించారు. గోపాల్ పేట మండలం చెన్నూరు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు రాంబాబు కూతురు ప్రథానానికి హాజరై నూతన వధువు సాయిదీక్షితను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, నాయకులు ఉంగ్లమ్. తిరుమల్, నీలస్వామి,గులాం ఖాదర్ ఖాన్,స్టార్.రహీమ్,వెంకట్ సాగర్ ప్యాట.తిరుపతయ్య,గౌడ నాయక్,చిట్యాల.రాము, ఖాదరాష్,తోట.శ్రీను,రవి, శ్రీరంగపూర్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, పృథ్వీరాజ్,గౌడ నాయక్,వేంకటేశ్వర రెడ్డి, జె.కురుమూర్తి,అర్జున్,ఎం.డి.షఫీ,ఎం.డి.అవేజ్,ఎం.డి. ఆరీఫ్, గోపాల్ పేట మండల నాయకులు బాలరాజు, తిరుపతయ్య,మతీన్,చంద్రశేఖర్,రాజేష్ గౌడ్,నాగరాజు తదితరులు ఉన్నారు.



# ప్రజా ప్రయోజనాల కు రోడ్డు విస్తరణ చేపట్టండి



### బహుజన సమాజ్ వాది పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జే రాములు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** రాబోయే తరాలకు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు కన్యకా పరమేశ్వరి గుడిని తొలగించాలని బహుజన సమాజ్వాది పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాములు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఆంజనేయుని గుడి,దర్గాలను తొలగించారని తొలగించాలని ఉద్దేశంతో కన్యకా పరమేశ్వరి గుడికి స్థలం కేటాయించారని ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. వెంటనే వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి జోక్యం చేసుకొని గుడిని తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అన్నారు. కా పరమేశ్వరి గుడికి స్థలం కేటాయించారని ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులను కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగర్ రింగ్‌రోడ్డులో అలేఖ్య టవర్స్ నుంచి సాగర్ రింగ్‌రోడ్డు వరకు, సాగర్ రింగ్‌రోడ్డు నుండి చింతలకుంట వరకు నూతన స్కై, ఫ్లై ఓవర్ల నిర్మాణం పనులు వేగవంతం

# హమాలీ సంఘం అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మంత్రి.....



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణగంజ్ హమాలీ సంఘం నూతన అధ్యక్షులు ఆడెం.చంద్రయ్య ను శనివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాములో కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించారని స్థానికంగా సంఘాలకు కమ్యూనిటి హాల్స్,విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి అన్నివిధాలుగా వారికి అండగా ఉన్నామని భవిష్యత్తులో కూడా కార్మిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి నిలుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, స్టార్.రహీమ్,చిట్యాల.రాము,కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి కి . ఘనంగా సన్మానం



**అగ్నిధారాన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శిగా గౌస్ విధులు నిర్వహించి .న్యాల్కల్ మండల పరిధిలోని చేని గేపల్లి బదిలీపై వెళ్లడంతో శనివారం నాడు గ్రామస్తులు మండల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఇట్టమ్మ, కిష్టారెడ్డి ఎంపిటిసి పండరి మాజీ సర్పంచ్, పెంటయ్య , మండల యువ నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శానిటేషన్ తప్పనిసరి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** గ్రామాల్లో తప్పకుండా శానిటేషన్ చేయాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ పంచాయతీని మరియు పారిశుధ్య పనులను ఆయన తనిఖీ చేశారు. ముందుగా గ్రామపంచాయతీలోని ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వాటర్ ట్యాంకుల్లో తప్పకుండా శానిటేషన్ చేయాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయాలని అన్నారు. ముఖ్యంగా నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ప్రజలు తమ తమ ఇండ్ల వద్ద ఎటువంటి మురికి నీరు లేకుండా చూసుకోవాలని మురికి నీరు వల్ల దోమలు పెరిగి జ్వరాలు వచ్చే సూచనలు ఉన్నాయని అన్నారు. ఆయన వెంట ఎంపీఓ కాటం భాస్కర్ గ్రామ కార్యదర్శి ప్రసాద్ కారోబార్ రాచకొండ భీమరాజు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి శ్రీశైలం వెళుతూ ,కల్వకుర్తి పట్టణంలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గోవిందు శ్రీనివాస్ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి , మీర్యాల శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, కార్యదర్శి శ్రీధర్, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు దర్శి సాయిరాజ్ ,గోవింద కృష్ణయ్య, రవి ు పాల్గొన్నారు.

# జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చాలా దురదృష్టకరం



### ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేయించాలి

### -అడ్వకేట్ శానవాజ్ ఖాన్

### రామగుండం మస్జీద్ టర్నింగ్ లో జూనియర్ డాక్టర్ మౌమిత కు అశ్ర నివాళి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** కోల్కత్తాలో జూనియర్ వైద్యురాలిపై లైంగిక దాడి ఆపై హత్య ఘటన దురదృష్టకరమని దీనిని ఖండిస్తూ అడ్వకేట్ శానవాజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెయినీ డాక్టర్ పై సామూహిక హత్యాచారం చేసి హత్య చేయడం లైంగిక దాడికి పాల్పడడంతో పాటు కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం క్షమించదన్నారు. కలకత్తా లో ట్రైన్ డాక్టర్ పై అత్యాచారం జరపడంతో పాటు హత్య చేయడం అతి కిరాతకమని అన్నారు నిందితుడిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో శ్రీను, రమేష్, సంజీవ్, అరవింద్,సజు కరీం, సాబీర్, ఒవాస్, ముజేహిద్, ఆల్ఫాన్, ఇస్మాయిల్, మజీద్, సమీద్, ఇతరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ జోలికి వస్తే సాహించేది లేదు

### మాజీ మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీ చింపడం హేయమైనా చర్య

### బీ ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**అగ్నిధారా న్యూస్( సిద్దిపేట జిల్లా )** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఆగడాలురోజు రోజుకుమితి మీరుతున్నాయని, సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయం పైకి వెళ్లి కాంగ్రెస్ నాయకులు హరీష్ రావు ఫ్లెక్సీ చింపడం హేయమైన చర్య అని, 6,గ్యారంటీలు పూర్తిగా అమలు చేయకుండా, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, హరీష్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, రైతులకు పూర్తిగా అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు వ్యతిరేకత మొదలైందని ప్రభుత్వం పరిపాలన మీద దృష్టి పెట్టాలి కానీ ప్రతి పక్షాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పనిచేయడం తగదని అన్నారు. బిఆర్ఎస్ జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.



### ఉపాధ్యాయుడు గసిగంటి దేవేందర్.

**అగ్నిధార(రామగిరి మండలం):** ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం జడ్.పి.హెచ్.ఎస్ కలవచర్ల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయుడు గసిగంటి దేవేందర్ సొంత ఖర్చులతో బయాలజీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ.శోభన్ రావు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు జి.దేవేందర్ ను అభినందించారు.ఈ సంవత్సరం విద్యార్థులు బాగ చదివి 10 జి.పి.ఎ. సాధించాలని మరియు 100% ఉత్తీర్ణత సాధించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

